ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని సంకట విమోచన ఆంజనేయ స్వామి, వేంకటేశ్వర స్వామిని స్టార్ ఫ్రూట్స్‌తో అలంకరించామని అర్చకులు తులసి వేంకట రమణా చార్యులు తెలిపారు.
- నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 5

నేడు ఆలయ వార్షికోత్సవం

శామీర్‌పేట, ఫిబ్రవరి 5 : తూంకుంట ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భక్తులు, ప్రజలు పాల్గొనాలని తూంకుంట గౌడ సంఘం సభ్యులు సోమవారం తెలిపారు. మంగళవారం మైలలు తీయుట, 10, 11న ఊరు మొత్తం బోగి ఎత్తుట, 12న సోమవారం గంగకు, 13న ఉదయం 9 గంటలకు ఎల్లమ్మతల్లి కల్యాణం మధ్యాహ్నం 2 గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహించనున్నారు.

నిబంధనలు పాటించాలి

రామంతాపూర్ : రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఉప్పల్ ఆర్టీవో ఆర్టీసీ డ్రైవర్లకు డిపోలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వ్యక్తి ప్రాణం విలువైందని, బస్సు డ్రైవర్ల చేతుల్లో వందలాదిమంది ప్రాణాలు ఉంటాయని డీఎం శ్రీనివాస్ అన్నారు.

ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తా..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎస్వీనగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్ / చర్లపల్లి, ఫిబ్రవరి 5 : నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీనగర్ కమాన్ వద్ద డ్రైనేజీ పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ముఖ్యంగా డివిజన్‌లో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా పనులను పరిశీలించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

ఉప్పల్ : చిలుకానగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించే ప్రథమ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సోమవారం ఆలయ కమిటీ ప్రతినిధులు కలిశారు. ఈ మేరకు ఆయనకు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నీలంరెడ్డి, సాయిజెన్ శేఖర్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, సత్యరాజ్, కమిటీ అధ్యక్షుడు సోమనరసింహచారి, ప్రధాన కార్యదర్శి పరిపూర్ణచారి, కోశాధికారి నీలకంఠచారి, జాయింట్ సెక్రటరీ బ్రహ్మచారి, కమిటీ ప్రధాన సలహాదారులు రామరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాయం చేస్తాం..

రామంతాపూర్ : ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా చదువు ఖర్చు తానే భరిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్‌లోని అరవిందనగర్‌లో విశ్వశాంతి హైస్కూల్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని విద్యలో చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర స్పాండెంట్ రూపారాణి, డైరెక్టర్ పీసీ వెంకటేశం, రిటైర్డ్ ఏసీపీ కె.అశోక్ చక్రవర్తి, మల్లయ్య, గంధం నాగేశ్వర్‌రావు, అడ్వైజర్ డాక్టర్ బీపీచారి పాల్గొన్నారు.

యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి

యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రామంతాపూర్ యాదవ సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తన గెలుపు కోసం కృషిచేసిన యాదవులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, యాదవ సంఘం నాయకులు సర్వబాబు యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. - రామంతాపూర్, ఫిబ్రవరి 5

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఇంజినీరింగ్ ఏఈ కీర్తితో కలిసి అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, ఫిబ్రవరి 5 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో పెండింగ్ పనులపై ఇంజినీరింగ్ ఏఈ కీర్తితో కలిసి కార్పొరేటర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీనగర్‌లో కల్వర్టు పనులు, ఐజీ కాలనీలో రహదారి నిర్మాణ పనులు, ప్రహరి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కుషాయిగూడలోని పలు కాలనీల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. రాబోయే బడ్జెట్‌లో డివిజన్‌లో పలు రహదారులు, డ్రైనేజీ నిర్మాణం వంటి సమస్యలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి జోనల్ కమిషనర్‌కు నివేదిక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎక్స్‌రోడ్‌లో ట్రాఫిక్ జామ్ దృశ్యం

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5: జిల్లా పరిషత్ నిధులతో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. రూ.80 లక్షలతో ఘట్‌కేసర్ మండలంలోని మాదారం, ఏదులాబాద్, మర్పల్లిగూడ గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలోని చివరి ఇంటి వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ అరుణ, ఎంపీటీసీ శోభారాణి దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

పద్మశ్రీ అవార్డు పొందిన సోమలాల్‌ను కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. - రామంతాపూర్, ఫిబ్రవరి 5

బస్తీ దవాఖానల్లో..

మెరుగైన వైద్య సేవలు

బోడుప్పల్, ఫిబ్రవరి 5: బస్తీ దవాఖాన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘుథ్‌స్వామి పేర్కొన్నారు. సోమవారం బోడుప్పల్ పరిధి అంబేద్కర్ కాలనీలో కీసర డివిజన్ వైద్యాధికారి నారాయణ స్వామి, డాక్టర్ రవికుమార్‌తో కలిసి బస్తీ దవాఖానను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కల్యాణ్ కుమార్, డాక్టర్ ప్రీది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి రఘునాథ్‌స్వామి, కార్పొరేటర్ కల్యాణ్‌కుమార్

ఈవీఎంల పరిశీలన నిశితంగా జరగాలి

ఈవీఎంలను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, ఫిబ్రవరి 5(నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈవీఎం, వీవీ ప్యాట్ల పరిశీలన నిశితంగా జరగాలని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈవీఎం మొదటి విడత తనిఖీని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, మొదటి విడత ఈవీఎంల తనిఖీ నిర్వహించినట్టు తెలిపారు. మొదటి విడత తనిఖీ 14వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలించేందుకు ఈసీఐఎల్‌కు చెందిన 26 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లా చేరుకుందని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల గోదాంలను కలెక్టర్ గౌతమ్, రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించారు. కూకట్‌పల్లి, మేడ్చల్ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్షన్ పిటిషన్ ఉండటం వల్ల గోదాంలు తెరువలేదని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజావాణిలో 150 దరఖాస్తులు..

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 150 దరఖాస్తులను స్వీకరించినట్లు లా అఫీసర్ చంద్రావతి తెలిపారు. ప్రజలిచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

మేడ్చల్, ఫిబ్రవరి 5 : అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడటమే వికసిత్ భారత్ లక్ష్యమని శ్రీనిధి సెంటర్ ఆఫ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ ప్రతినిధి డాక్టర్ శృతి భార్గవ్ చోభే అన్నారు. మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో వికసిత్ భా రత్ - 2047లో భాగంగా ' థింక్ లైక్ ఏ డిజైనర్ బిల్డ్ ఫర్ ఇండియా డిజైన్ ఫర్ అమృత్ ' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ప్రోగ్రాం కో - ఆర్డినేటర్లు సరిత, షణ్ముఖప్రియ, పీఆర్వో సుధాకర్, హెచ్‌వోడీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం అవసరం

అవగాహన కార్యక్రమంలో అధికారులు, బీఎస్సీ విద్యార్థులు, రైతులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 5 : మన విత్తనాలు, మన పంటలు, మన ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయం అవసరమని టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్)-జై కిసాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని బీ.ప్రసాద్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులు, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆహార అలవాట్ల వల్ల జరిగే అనర్థాలు తెలిపారు. విషపూరిత ఆహారం తినడం వల్ల ఆరోగ్యం ఎలా అవుతుందనే విధానం, నేల సారం తగ్గిపోయి రోజు రోజుకి ఎలా క్షీణించిపోతుందో రైతులకి వివరించి ప్రకృతి వ్యవసాయ వైపు ప్రేరేపిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణవేణి, కేవీకే మాజీ ప్రొఫెసర్ నర్సింహారెడ్డి, దశరథ్, బైరెడ్డి నరేశ్‌రెడ్డి, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు, మండల రైతులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

పీర్జాదిగూడ, ఫిబ్రవరి 5 : ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. రాధాకృష్ణ కాలనీలో ఉంటున్న ముత్యాల తిరుమలమ్మ గత నెల 29న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా.. ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 5: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 11వ వార్డు పరిధి బీరప్ప కాలనీలో నూతన ట్రాన్స్ పార్మర్‌ను వార్డు కౌన్సిలర్ జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. వార్డులో కరంట్ సమస్య నివారణకు గాను ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, బాలమలేశ్, సత్యనారాయణ, సురేష్, భాస్కర్ పాల్గొన్నారు.

'కుష్ఠు నిర్మూలనకు కృషి చేయాలి'

మేడ్చల్, ఫిబ్రవరి 5 : కుష్ఠు పై ప్రజలకు అవగాహన కల్పించి, నిర్మూలనకు కృషి చేయాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాశ్రీకాంత్ గౌడ్ కౌన్సిలర్లకు సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ వెంకన్న తెలిపారు. కుష్ఠు రహిత భారతదేశం కోసం కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్లు శ్రీహరిగౌడ్, వెంకన్న, ఏఎన్ఎం రేచల్, శివపార్వతి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 5: నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని మల్కాజిగిరి డీసీ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం వినాయకనగర్ డివిజన్ ప్రధాన రహదారిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు పరిశీలించి నేరేడ్‌మెట్ పోలీసుల సమక్షంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 : ప్రజలకు తాగు నీరు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని శ్రీపాయినాథ్‌పురం, మీర్జాల్‌గూడ, కృపానంద అపార్టుమెంట్స్, ఆనంద్‌బాగ్, మంజు శంకర్ అపార్టుమెంట్స్, ప్రశాంత్‌నగర్ పురతన అపార్టుమెంట్స్‌కు నీటి కనెక్షన్‌లు ఇవ్వాలని విన్నవించారు. మౌలాలి హనుమాన్ నగర్, జేటీఎస్ ప్లే గ్రౌండ్ సమీపంలో సీవరేజ్ లైన్ వేయాలని, రైల్వే స్థల సేకరణ కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. అలాగే మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్‌కు సీవరేజ్ లైన్ లేకుండా ఎన్ఓసీ మంజూరు చేయవద్దన్నారు. గౌతంనగర్ డివిజన్‌లోని జేఎల్ఎస్ఎన్ నగర్‌లో రిజర్వాయర్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బండ చెరువుకు ఎస్టీపీ ప్లాంట్‌కు డీపీఆర్ ఇవ్వాలని, అక్కడ ఎస్టీపీ ప్లాంట్ పరిసరాల్లో డిసిల్టింగ్ చేయించాలన్నారు. ఎండీ సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, అనిల్‌కిశోర్, రాముయాదవ్, జీకే హన్మంతరావు, ఢిల్లీ పరమేశ్, చిన్నా యాదవ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం విధానాలపై పోరాటం చేయాలి

చర్లపల్లి, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాష్ట్ర సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ, సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, చర్లపల్లి అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాసులు, నాయకులు వీరయ్య, శివప్రసాద్, ఎండీ.రసూల్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

జవహర్‌నగర్ : ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల గ్రామీణ భారత్ సమ్మెను జయప్రదం చేయాలని భవన కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 9న జవహర్‌నగర్‌లోని దళితభవన్‌లో నిర్వహించే ట్రేడ్ యూనియన్ల సదస్సుకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికైన మామిడాల సతీశ్ రెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 5 : జాతీయ బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించే అవార్డుల ఉత్సవాల్లో భాగంగా సేవారత్న అవార్డుకు మామిడాల సతీశ్ రెడ్డి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ఆహ్వానపత్రాన్ని నాచారంలోని జాతీయ అకాడమి కార్యాలయంలో సోమవారం అందజేశారు. బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఏపీలోని తిరుపతిలో 11న బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నా రు. గౌతమ్, విష్ణు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ చెరువులో గుర్రపు డెక్కను తొలగిస్తాం

హైకోర్టు కాలనీ హెచ్ఎంటీ చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు చేపడుతామని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ అన్నారు. సోమవారం అధికారులతో కలిసి చెరువును సందర్శించారు. చెరువులో గుర్రపు డెక్క ఎక్కువగా పేరుకుపోయిందన్నారు. హైకోర్టు కాలనీలో నూతన వాటర్ పైపులైన్ వేయాలని, దెబ్బతిన్న సీసీ రోడ్ల స్థానంలో నూతన రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వాటర్‌వర్క్స్ డీజీఎం రజనీకాంత్‌రెడ్డి,ఏఈ ఎంటమాలజీ నరేశ్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, కాలనీ అధ్యక్షుడు కేశవరావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రాజ్, నాయకులు కొండల్‌రెడ్డి, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు పాల్గొన్నారు. - రామంతాపూర్, ఫిబ్రవరి 5

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

ఉప్పల్, ఫిబ్రవరి 5 : డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. వీఎస్టీ కాలనీలో డ్రైనేజీ పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులు పూర్తిచేసి, రోడ్డు పనులు చేపట్టేలా చూస్తామన్నారు. మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిజెన్ శేఖర్, సువర్ణ సుగుణాకర్, బుచ్చన్న, వాసు, సూపర్‌వైజర్ రాకేశ్ పాల్గొన్నారు.

బోధన పద్ధతులను మెరుగుపర్చుకోవాలి

బెల్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ మోహన్ రావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపకులు

మేడ్చల్, ఫిబ్రవరి 5 : బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవాలని బెల్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ మోహన్‌రావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఐదురోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ మాధవీలత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవీలత, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ చక్రవర్తి భగవతి, రుక్మరేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'

ఫిర్యాదులు పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 5: ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయాలు, సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ.. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు. డీసీ రాజు, డీసీపీ సాంబయ్య, ఏఎంసీ నరసింహారెడ్డి, డీఈ రంజిత్ రెడ్డి, ఏఈ లక్ష్మి, సూపరింటెండెంట్ స్వామి, హార్టికల్చర్ అధికారి ప్రవీణ్, నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై వినతి

చర్లపల్లి, ఫిబ్రవరి 5 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియగాంధీనగర్ ఫేజ్- 2లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సైనిక్‌పురిలోని విద్యుత్ డీఈ సుభాష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శివకుమార్, నరేశ్, పాండు, వెంకటేశ్, రఘు పాల్గొన్నారు.

వాచ్‌మన్ అదృశ్యం

మల్కాజిగిరి : వాచ్‌మన్ అదృశ్యమయ్యాడు. మల్కాజిగిరి పోలీసుల కథనం ప్రకారం.. హిల్‌టాప్ కాలనీలో నివసిస్తున్న యాదగిరి (54) ఆదివారం ఉదయం విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. కూతురు తులసి ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client, Seetharaju Venkateshwara Rao, S/o. Late. S. Sheshagiri, Aged about 75 Years Occ: Retd, R/o. H.No.3-4-1013/2, Rajender Nagar Colony, Barakatpura, Hyderabad was travelling by on 03.02.2024, 11.30 AM, vehicle bearing no. TS 10 EH 4784. By the time vehicle reached Vishal Mart, Ramanthpur, my client got off the vehicle to avail Xerox copies of the original title book. Later, when returned back to his vehicle, my client found that his original Title books pertaining to land admeasuring Ac:3.00 guntas in Survey no.238 Situated at Bagh Hayathnagar, Rangareddy District was missing. My client unable to trace out the same in spite of intense search. As such, it is requested that, if above documents are found, please inform below undersigned.

G. Shashidhar Reddy (Advocate), #306, III Floor, VNR Complex, Kachiguda, Hyderabad. Cell No.9849036891

Date: 05.02.2024
Place: Hyderabad